teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 312 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 27 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణ ప్రభుత్వంతో సిస్కో కీలక ఒప్పందం

నైపుణ్య శిక్షణకు సిస్కో-సీఎం సమక్షంలో ఎంవోయూ



# బెట్టింగ్ యాప్‌లపై సర్కార్ ఉక్కుపాదం

ప్రమోషన్స్‌పై కఠినంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం


స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు నిర్ణయం

సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ హోమ్ శాఖ, శాంతి భద్రత, ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లపై మాజీ మంత్రి హరీష్ రావు లేవనెత్తిన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2021 లో ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు.





## ముగిసిన ఇంటర్ పరీక్షలు

**పేపర్ వాల్యుయేషన్ పై అధికారుల దృష్టి**

తెలంగాణ బ్యూరో, మార్చి 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలకు దాదాపు 9.80 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5వ తేదీన ప్రారంభమై 25 వరకు కొనసాగాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో అన్ని సబ్జెక్టుల వారీగా పరీక్షలు

మిగతా 2 లో



## ఐపీఎల్ క్రికెట్ లవర్స్ కోసం టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం

ప్రేక్షకుల కోసం ఆర్టీసీ ప్రత్యేక రవాణా సౌకర్యం ఏర్పాటు

02

## కనీసం ముఖ్యమంత్రిలా నటించాలి



**సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఎద్దేవా**

హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి కనీసం ముఖ్యమంత్రిలా నటించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన ఆయన

మిగతా 2 లో



## విద్యా వ్యవస్థపై స్వల్పకాలిక చర్చ

ముఖ్యమైన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కవిత

.. వివరాలు 2లో



## అత్యవసరమైతేనే బయటకు రావాలి



మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయట తిరగొద్దు

హెచ్చరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ

02

## ఇకపైన బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు



**సన్న బియ్యం కూడా పంపిణీ చేయబోతున్నట్లు వెల్లడి**

**అసెంబ్లీ వేదికగా ప్రకటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రేషన్ కార్డుదారులకు అదిరిపోయే శుభవార్త చెప్పారు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఇకపైన పూర్తి స్థాయిలో అందిస్తామని ఆయన అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. చౌక ధరల దుకాణాల్లో ఇకనుంచి రేషన్ బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ

మిగతా 2 లో

## ఉపఎన్నికలపై క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి



**రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావని తేల్చి చెప్పిన సీఎం**

**సభ్యులు ఆందోళన చెందాల్సిన పని లేదని సూచనలు**


హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి ఉపఎన్నికలపై క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావని తేల్చి చెప్పారు. సభ్యులు ఎవరూ ఆలోచించి

మిగతా 2 లో

## లోక్‌సభ స్పీకర్ పై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వలేదని ఆగ్రహం





## భద్రాచలం ఆలయ నూతన డిజైన్లు విడుదల

**విస్తరణ, ఇతర పనులకు రూ.60 కోట్లు మంజూరు**

**45 మందికి పరిహారం రూ.34 కోట్లు**

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 26 (తీన్మార్ న్యూస్): భద్రాచలం ఆలయ నూతన డిజైన్లు విడుదల అయ్యాయి. ఈ డిజైన్లు ఆకట్టుకునేలా ఉన్నాయని భక్తులు అంటున్నారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి గత బీఆర్ఎస్

మిగతా 2 లో

## ఒక్క ఏడాది పాలనలోనే నిలిచిపోయిన అభివృద్ధి




**మంత్రుల ఆదాయాలు మాత్రం రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆరోపణలు**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి జగదీష్ రెడ్డి తీవ్ర విమర్శలు**

హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. కేవలం ఒక్క ఏడాది పాలనలోనే తెలంగాణ అభివృద్ధిని నిలిచిపోయిందని,

మిగతా 2 లో

## అమెజాన్లో భారీగా నకిలీ వస్తువుల కలకలం



అమెజాన్ గోదాములపై బీఐఎస్ దాడులు

రిజిస్ట్రేషన్ మార్కు లేని ఉత్పత్తులు నిల్వ చేశారన్న సమాచారం

కొన్ని వస్తువులను సీజ్ చేసిన అధికారులు

02

# బెట్టింగ్ యాప్‌లపై సర్కార్ ఉక్కుపాదం

హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ హెూమ్ శాఖ, శాంతి భద్రత, అన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లపై మాజీ మంత్రి హరీష్ రావు లేవనెత్తిన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2021 లో అన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు. అలాగే రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని చెప్పుకొచ్చారు. ఆన్ లైన్ రమ్మీ వంటి ఇతర గేమ్ లను నిరోధించడానికి, నిషేదించడానికి, చర్యలు తీసుకొవడానికి స్పేషల్ ఇన్వెష్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. గత కొద్ది రోజులుగా అన్ లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారించామని దీని వలన సమస్య తీరదు అన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొవాలంటే చాలా మందిని ఇన్వెస్టిగేషన్ చేయాల్సిన అవసరం ఉందని ఇందుకు ప్రభుత్వానికి అన్ని అధికారాలు కావాలని ఈ బెట్టింగ్ యాపులపై విచారణ చేసేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పుకొచ్చారు. అలాగే ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారికి విదించే శిక్షను పెంచేందుకు వచ్చే సమావేశాల్లో సవరణ బిల్లును సభలో ప్రవేశ పెడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



## విద్యా వ్యవస్థపై స్వల్పకాలిక చర్చ



హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ శాసనమండలిలో రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఎమ్మెల్సీ కవిత ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో విద్యావ్యవస్థ నాశనం అయిందని ప్రచారం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వ గణాంకాలే సమాధానమని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన గణాంకాల ప్రకారం, గత పది సంవత్సరాల్లో తెలంగాణలో విద్యా వ్యవస్థ మెరుగుపడింది. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య తగ్గిందని కేంద్ర గణాంకాలే చెబుతున్నాయని కవిత వ్యాఖ్యానించారు. 2014-15 నాటికి తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 29,268 కాగా, 2023-24 నాటికి ఈ సంఖ్య 30,022కి పెరిగింది. ఇది ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిదర్శనమని కవిత తెలిపారు. 2014-15లో రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 15,069 ఉండగా, 2023-24 నాటికి 12,126కి తగ్గిపోయింది. దీని అర్థం, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసీఆర్ పాలనలో విద్యావ్యవస్థ బలోపేతమైందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు మొగ్గుచూపారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బోధన ప్రమాణాలు మెరుగుపడటంతో ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడే అవసరం తగ్గిందని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణలో విద్యావ్యవస్థ నాశనం అయ్యిందని దుష్ప్రచారం చేసినవారికి కేంద్ర గణాంకాలే సమాధానమని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య పెరగడం, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య తగ్గిపోవడం విద్యా రంగంలో తెలంగాణ సాధించిన పురోగతికి నిదర్శనమని ఆమె అన్నారు.

## ఇకపైన బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు



మొదటి పేజీ తరువాయి

చేస్తామని వివరించారు. లబ్ధిదారులు ఇకపైన రేషన్ షాపుల్లో నిత్యవసర సరుకులు తీసుకువెళ్లాలని కోరారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తెలంగాణ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం కూడా పంపిణీ చేయబోతున్నట్లు వెల్లడించారు. అలాగే %యాదీజ% లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ పై కూడా కీలక ప్రకటన చేశారు మంత్రి ఉత్తమ్. ఇప్పటివరకు రెండు మృతదేహాలను వెలికి తీసినట్లు అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. మిగిలిన డెడ్ బాడీలను త్వరలోనే బయటకు రెస్క్యూ టీం తీసుకువస్తుందని వివరించారు. సహాయక చర్యలు పూర్తికాగానే ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. డెడ్ బాడీలను బయటకు తీసుకువచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు క్లారిటీ ఇచ్చారు. బాధిత కుటుంబాలను కూడా ఆదుకుంటామని భరోసా కల్పించారు. కానీ గులాబీ పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టులు పనులు ప్రారంభి స్తామని కూడా వివరించారు. కాళేశ్వరం పై విజిలెన్స్ రిపోర్ట్ తమకు అందిందని ప్రకటన చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

## భద్రాచలం ఆలయ నూతన డిజైన్లు విడుదల

మొదటి పేజీ తరువాయి

సర్కార్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఆనంద్‌సాయి కొన్ని డిజైన్లను రూపొందించారు. ఆలయ అభివృద్ధిపై ఈ కొత్త డిజైన్లను ప్రభుత్వం విడుదల చేసింది. మాడ వీధుల విస్తరణ, ఇతర పనులకు ప్రభుత్వం రూ.60 కోట్లను మంజూరు చేసింది. మాడ వీధుల విస్తరణలో భాగంగా ఇళ్లు, భూములను కోల్పోతున్న వారిని రెవెన్యూ, దేవస్థానం అధికారులు గుర్తించగా.. 45 మందికి రూ.34 కోట్లు పరిహారం అందించాల్సి ఉంది. సీతారాముల కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అధికారులు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, సర్వే వివరాల గురించి సీఎం రేవంత్ ఆరా తీశారు. నష్టపరిహారం విడుదల కావాల్సి ఉందని మంత్రి తుమ్మల చెప్పారు. ఇటీవల భద్రాచలం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి సైతం.. రెండు, మూడు రోజుల్లో భూ నిర్వాసితుల పరిహారం అందుతుందని ప్రకటించారు. మంగళవారం రూ.34 కోట్లు విడుదల చేయగా.. ఏళ్ల తరబడి స్థానికులు, భక్తులు ఎదురుచూస్తున్న భద్రగిరి అభివృద్ధికి తొలి అడుగు పడినట్లయింది. ఈ మేరకు 45 మంది నిర్వాసితులతో ఆర్డీవో సమావేశమై నిరభ్యంతర పత్రాలు స్వీకరించారు.
వీరికి బుధవారం నష్టపరిహారం చెక్కులను ఇచ్చే అవకాశముంది. శ్రీరామనవమి రోజు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిపించేలా సన్నాహాలు చేస్తున్నారు అధికారులు.

## ఉపఎన్నికలపై క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి



ఆందోళన చెందాల్సిన పని లేదని సూచించారు. ఇలాంటి విషయాల మీద దృష్టి పెట్టకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం మేలని అన్నారు. ఇతర పార్టీ నేతలు తమతో చేరినా చేరిన వాళ్ళు వెనక్కి వెళ్ళినా ఏం చేసినా ఉపఎన్నికలు రానే రావని ఖరాకండిగా స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి మీదనే తాను ఫోకస్ పెట్టానని, ఇలాంటి విషయాల మీద ఫోకస్ పెట్టి తన సమయం వృథా చేసుకోనని అన్నారు. ఈ కేసు సుప్రీం కోర్టులో ఉన్నందున తీర్పు వచ్చాక ఏదైతే అది అవుతుందని, అన్నిటికీ తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి మారడం ఆ వ్యవహారం హైకోర్ట్, సుప్రీం కోర్టు వరకు వెళ్ళడం రేపో మాపో సుప్రీం కోర్టులో ఆ తీర్పు వస్తుందని, పార్టీ ఫిరాయించిన వారంతా రాజీనామాలు చేసి ఉపఎన్నికలకు వెళ్తారని రాష్ట్రంలో చర్చలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో ఉప ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వడంతో నేతలు ఊపిరి పీల్చుకున్నారు.

## అత్యవసరమైతేనే బయటకు రావాలి



హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): అత్యవసరమైతేనే బయటకు రావాలని, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయట తిరగొద్దని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరించింది. రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. దాహంగా లేకపోయిన తగినంత నీళ్లు తాగాలని, ఇంట్లో తయారు చేసిన లెమన్ వాటర్, మజ్జిగ, పళ్ల రసాలు సేవించాలని, బయటకు వెళ్లేటప్పుడు వాటర్ వెంట తీసుకువెళ్లాలని తెలిపారు.
సీజనల్ పళ్లను, కూరగాయలను ముఖ్యంగా నీటి శాతం ఎక్కువగా ఉండే వాటర్ మిలన్, మస్క్ మిలన్, సంత్రాలు, గ్రేప్స్, ఫైనాపిల్, కీరదోస వంటివి ఎక్కువ తీసుకోవాలని పేర్కొన్నారు. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, క్యాప్, టవల్ వంటివి తలకు ఎండ తగలకుండా చుట్టుకోవాలని, అలాగే ఎండ వేడిని తట్టుకునేలా లేత రంగు కాటన్ దుస్తులనే ధరించాలని తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు షూస్, చెప్పులు తప్పకుండా ధరించాలన్నారు. అవసరమైతేనే బయటకు రావాలని, ఇంట్లో ఉన్నప్పుడు పగటి వేళ డోర్లు కిటికీలు తెరిచిఉంచొద్దని, ఎండ లేని టైంలో వెంటిలేషన్ తెరిచిపెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వంటగదిలో వెంటిలేషన్ ధారాళంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొంది. బయటకెళ్లే పనులు ఉదయం, సాయంత్రం పూట మాత్రమే పెట్టుకోవాలని సూచించారు.

**అప్రమత్తంగా ఉండాలి.**

మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు బయట రాకూడదని, ఆల్కహాల్, టీ, కాఫీ, సాఫ్ట్ డ్రింక్స్, షుగర్ ఎక్కువ ఉండే పదార్థాలతో పాటు, హై ప్రోటీన్, మసాలా, నూనె పదార్థాలు తినకూడదని తెలిపారు. వాంతులు, చర్మం ఎర్రగా మారడం, తలనొప్పి, గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే వెంటనే దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వాతావరణ సమాచారం కోసం పేపర్, టీవీ, రేడియోలలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ ఉండాలని, లేదా ఐఎండీ వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు.

## లోక్‌సభ స్పీకర్‌పై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు



న్యూ ఢిల్లీ, మార్చి 26 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పీకర్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రజాసమస్యలపై మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. గత వారం రోజులుగా అనేకల సమస్యలపై లేవనెత్తేందుకు పదేపదే మైక్ ఇవ్వాలని కోరినా ఇవ్వలేదని అన్నారు. అసలు ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ఇది సభను నడిపే విధానం కాదు అంటూ లోక్ సభా స్పీకర్ ఓం బిర్లాపై తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం పార్లమెంట్ ముందు విలేకరులతో మాట్లాడిన రాహుల్ లోక్‌సభలో అప్రజాస్వామ్య పద్ధతిలో నడిపిస్తున్నారని, ప్రతిపక్ష నాయకుడిగా కీలకఅంశాలను లేవనెత్తాలని తాను పదేపదే అభ్యర్థించినప్పటికీ స్పీకర్ తోసిపుచ్చారని అన్నారు. మహాకుంభమేళా, పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై మాట్లాడేందుకు ప్రయత్నించాను. సభకు ఎలాంటి ఆటంకం కలిగించనప్పటికీ నేను లేచి నిలబడి అడిగినప్పుడల్లా స్పీకర్ అడ్డుకున్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యానికి చోటు లేకుండా పోయిందని రాహుల్ అన్నారు. సభ గౌరవాన్ని కాపాడటానికి సభ్యులు పాటించాల్సిన విధాన నియమాలను పాటించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరిన తర్వాత రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ ఆ పరిశీలన చేయడానికి గల కారణం ఏమిటో వెంటనే స్పష్టంగా తెలియలేదన్నారు. ఈ వ్యాఖ్యల అనంతరం తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా సభను వాయిదా వేశారని రాహుల్ గాంధీ అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంతో సిస్కో కీలక ఒప్పందం



హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వంతో సిస్కో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం అసెంబ్లీ కమిటీని హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సిస్కో బృందం సమావేశం నిర్వహించింది. స్కిల్ యూనివర్సిటీలో నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వంతో సిస్కో సీఎం సమక్షంలో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డితో ప్రీమియర్ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా పీటర్ మాలినాస్కస్ ఎంపీ బృందంతో తెలంగాణ శాసనసభ కమిటీ హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా హై కమిషనర్ టు ఇండియా ఫిలిప్ గ్రీన్ కూడా పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

మంగళవారం ముగియడంతో విద్యాశాఖ అధికారులు పేపర్ వాల్యుయేషన్ పై దృష్టి పెట్టారు. ఇప్పటికే కొన్ని సబ్జెక్టుల పరీక్షలు మార్చి 20వ తేదీన ముగిశాయి. దీంతో కొన్ని పేపర్ల వాల్యుయేషన్ ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటర్ పరీక్షల ఫలితాలను వచ్చే నెల (ఏప్రిల్) చివరి వారంలో విడుదల చేయాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఎప్‌సెట్ ప్రారంభం కానుంది. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందు అంటే నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే యోచనలో అధికారులు ఉన్నట్లు సమాచారం.

## కనీసం ముఖ్యమంత్రిలా నటించాలి

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మన సీఎం, తాను సీఎం అనే విషయాన్ని తరచుగా మర్చిపోతుంటారని, ఆయన తన పాత్రను మార్చుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారని అన్నారు. ఈ రోజు ఏకంగా తానే సుప్రీంకోర్టు అని తేల్చేశాడని, అసెంబ్లీ లో ఎమ్మెల్యే ఫిరాయింపుల కేసు పై తీర్పు ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. పార్లమెంటరీ నియమాల ప్రకారం కోర్టు దృష్టిలో ఉన్న అంశాలను సభలో ప్రస్తావించకూడదు కానీ మళ్లీ రేవంత్ రెడ్డి తాను నిబంధనలకు అతీతుడను అని స్పష్టం చేశాడని, సుప్రీం కోర్టు కన్నా తానే ఎక్కువ అని రేవంత్ రెడ్డి భావిస్తున్నాడని దుయ్యబట్టారు. సభలో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ తప్పకుండా కోర్టుల దృష్టికి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ రెడ్డికి ఇది మొదటి సారి కాదని, గత సంవత్సరం తాను చేసిన తప్పుకు క్షమాపణ చెప్పిన తర్వాత రెండవ సారి అని చెప్పారు. ఇక రేవంత్ రెడ్డి సీఎంలా ప్రవర్తించాలని, కనీసం సీఎంలా నటించాలని కోరారు. అంతేగాక ముఖ్యమంత్రిగా పనిచేస్తారని మిమ్మల్ని ఎన్నుకున్నారు. కానీ పరకాయప్రవేశాలు, పగటివేషాలు, పిట్టలదొర మాటలతో కాలం వెళ్ళబుచ్చాలని చూస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. మీ నాటకాలకి, సెన్సేషనల్ హెడ్ లైన్లకి, పంచ్ డైలాగులకు కోర్టుల పరువు తీయకండి అని, ఉపఎన్నిక రావాలా వద్దా అన్నది కోర్ట్ నిర్ణయం, దానికి అర్హులయిన జడ్జిలు ఉన్నారని తెలిపారు. మీరు పడకేసిన పాలన సంగతి చూడండి. తీర్పులు మీ స్థాయి కాదు! అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఐపీఎల్ క్రికెట్ లవర్స్ కోసం టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం

హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): ఐపీఎల్ జోష్ మరింత కిక్కిచ్చేలా క్రికెట్ లవర్స్ కోసం టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాదులో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ ల సందర్భంగా ప్రేక్షకుల కోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తుంది. ఐపీఎల్ కు వచ్చే ఫ్యాన్స్ కి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులను వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్ స్టేడియంకు ఆపరేట్ చేయనున్నట్టు వెల్లడించారు గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసి అధికారులు. గ్రేటర్ పరిధిలోని 24 డిపోల నుంచి 60 స్పెషల్ బస్సులను ఆపరేట్ చేయనున్నట్లు తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్ లు జరగనున్న తేదీల్లో ఈ ప్రత్యేక బస్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. మార్చి 27, ఏప్రిల్ 6, ఏప్రిల్ 12, ఏప్రిల్ 23, మే 5, మే 10, మే 20, 21 తేదీల్లో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ లకి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులను అరెంజ్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. ప్రధానంగా ఘట్కేసర్, హయత్ నగర్, ఎన్జీవోస్ కాలనీ, ఎల్బీనగర్, కోటి, లక్డీకపూల్, దిల్ షుఖ్ నగర్, మేడ్చల్, కెపిహెచ్బి, మియాపూర్, జేబీఎస్, ఈసీఐఎల్, బోయిన్పల్లి, చార్మినార్, చాంద్రాయణగుట్ట, మెహదీపట్నం, బీహెచ్ఈఎల్, వంటి వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్ స్టేడియం కు స్పెషల్ బస్సులు నడవనున్నాయి.

## అమెజాన్లో భారీగా నకిలీ వస్తువుల కలకలం



హైదరాబాద్, మార్చి 26 (తీన్మార్ న్యూస్): అమెజాన్ లో భారీగా నకిలీ వస్తువులు, ఉపకరణాలు పట్టుబడటం నగరంలో కలకలం సృష్టించింది. బీఐఎస్ ధ్రువీకరించిన ఐఎస్ఐ మార్కు, రిజిస్ట్రేషన్ మార్కు లేని ఉత్పత్తులను నిల్వ చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హైదరాబాద్ శాఖ అధికారులు బుధవారం అమెజాన్ గోదాములపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పెద్ద ఎత్తున బీఐఎస్ ధ్రువీకరణ పొందని గృహోపకరణాలు, సాంకేతిక ఉపకరణాలను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో హైదరాబాద్ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ సిటీలో ఉన్న అమెజాన్ గోదాంలో మంగళవారం బీఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దాదాపు రూ.50 లక్షల పైగా విలువైన 2783 ఉత్పత్తులకు బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించినట్లు తెలిపారు. ఐఎస్ఐ మార్క్, రిజిస్ట్రేషన్ మార్కులేని ఉత్పత్తులను జప్తు చేసినట్లు వెల్లడించారు.150 స్మార్ట్ వాచ్‌లు, 15 ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, 30 సీసీటీవీ కెమెరాలు, 16 మిక్సర్లు, 10 ప్రెజర్ కుక్కర్లు, 1937 స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిళ్లు, 326 వైర్‌లెస్ ఇయర్ బడ్స్, 170 మొబైల్ ఛార్జర్లు, 90 ఆట బొమ్మలు, ఇతర గృహోపకరణాలను జప్తు చేసి కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. బీఐఎస్ చట్టం 2016లోని పలు సెక్షన్ 17 ప్రకారం భారత ప్రభుత్వం బీఐఎస్ ధ్రువీకరణ తప్పనిసరి చేసిన ఉత్పత్తులేవీ ఐఎస్ఐ మార్కు, ఎలక్ట్రానిక్ వస్తువులకు రిజిస్ట్రేషన్ మార్కు లేకుండా, బీఐఎస్ అనుమతి పొందకుండా తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా రెండేళ్ల జైలు శిక్ష, రూ.2లక్షల జరిమానా మొదటిసారి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.5లక్షల వరకూ జరిమానా రెండోసారి తదుపరి దీనికి పదిరెట్ల వరకూ శిక్ష పడే అవకాశం ఉంది. ఇప్పటివరకు భారత ప్రభుత్వం 679 ఉత్పత్తులను తప్పనిసరి చేస్తూ పలు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్లు విడుదల చేసింది. వీటిని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్క వినియోగదారుడూ అవగాహన కలిగి ఉండాలని, బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యతా ప్రమాణాలను గుర్తించాలని, ఉల్లంఘనలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ దాడుల్లో బీఐఎస్ హైదరాబాద్ శాఖ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, ఎస్పీవో అభిసాయి ఇట్ట, జేఎస్ఏ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఏడాది పాలనలోనే నిలిచిపోయిన అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఆదాయం గణనీయంగా పడిపోయిందని విమర్శించారు. అయితే, మంత్రుల ఆదాయాలు మాత్రం రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతల పని దోచుకోవడం, దాచుకోవడమేనని ఆయన మండిపడ్డారు. రైతులకు మద్దతు ఇవ్వాల్సిన మంత్రులు హెలికాప్టర్లలో షికార్లు చేస్తుంటే, ఎండిన పంటలను పరిశీలించేందుకు మాత్రం సమయం లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలోని నేతలు రైతులను తీవ్రంగా అవమానిస్తున్నారని, వారి బాధను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే, తాను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాననే భయంతోనే సభ నుంచి అన్యాయంగా సస్పెండ్ చేశారని జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, తెలంగాణలో ప్రస్తుతం కమిషన్ల వ్యవస్థ రాజ్యమేలుతోంది. కమిషన్ ఇవ్వకపోతే ఏ పనీ జరగడం లేదు. ప్రభుత్వ పనులన్నీ లంచాల ఆధారంగా నడుస్తున్నాయి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# మంత్రి చేతులమీదుగా అవార్డులు అందుకున్న అదనపు కలెక్టర్, డీఆర్డీఓ

**రుణాల రికవరిలో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం**

**గ్రామీణ స్థాయిలో సేర్ఫ్ పట్టణ, స్థాయిలో మెప్మాకు దక్కిన అవార్డులు**



వరంగల్ జిల్లా, మార్చి 26 (తీన్మార్ న్యూస్): 2023-24 ఆర్థిక సం.కి సంబంధించి స్త్రీ నిధి ద్వారా రుణాలు ఇప్పించడం మరియు రికవరీ చేయించడంలో వరంగల్ జిల్లా గ్రామీణ స్థాయిలో సేర్ఫ్, పట్టణ స్థాయి లో మెప్మా విభాగాలు రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచినందుకు హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాప్ కాలేజ్ ఆఫ్ ఇండియా గచ్చిబౌలి ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా మెప్మా విభాగం నుండి ఇన్చార్జి పిడి/ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డి ఆర్ డి ఓ కౌసల్యదేవి అవార్డులను స్వీకరించారు. అవార్డు రావడానికి క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి సిబ్బంది వారు చేసిన కృషికి తో పాటు మంత్రివర్యులు ఎమ్మెల్యేల కృషికి వారి ప్రోత్సాహానికి గాను నేడు ఉత్తమ పురస్కారం అవార్డు దక్కడం సంతోషంగా ఉందని ఇన్చార్జి పిడి/ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ విభాగం నుండి డి ఆర్ డి ఓ కౌసల్యదేవి లు హర్షం వ్యక్తం చేశారు.

# కొత్తగూడెంకు ఎర్త్ సైన్సెస్ మంజూరు చేయాలని సీఎంకు తుమ్మల వినతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 26 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో మంత్రి తుమ్మల కలిసి లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే అత్యున్నత కళాశాల అని యూనివర్సిటీగా మారిస్తే అత్యంత ప్రయోజనం ఉంటుందన్నారు. దాదాపు 400 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల ఉందని 800 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మారిస్తే వేలాదిమంది శాస్త్రవేత్తలను తయారు చేయవచ్చు అన్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయంగా రూపాంతరం చెందితే ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో పాటు రాష్ట్రానికి దేశానికి ఖ్యాతిని తెచ్చిపెడుతుందన్నారు. ఎర్త్ సైన్సెస్ కు చెందిన వివిధ కోర్సులను అమలు చేస్తే పలు అంశాలలో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందన్నారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు పర్యావరణహితం కోసం, శాస్త్రవేత్తలను తయారు చేయడం కోసం యూనివర్సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మలకు హామీ ఇచ్చారు. దీంతో మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఉపాధి ఉద్యోగం......**

మైనింగ్ కళాశాలను యూనివర్సిటీగా మారిస్తే వేలాదిమంది విద్యార్థులు శాస్త్రవేత్తలు గాను పలువురికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి వస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే వీలు ఉంటుందని రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు అన్నారు.

# ఆలయ నిర్మాణానికి 3 లక్షల రూపాయలు విరాళం

**ఆలయ కమిటీకి అందజేసిన ముద్దయ్య శెట్టి కుటుంబ సభ్యులు**



ఆత్మకూర్ మార్చి 26 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల గ్రామంలో నూతన ఆలయ నిర్మాణానికి క్రీస్తు శేషులు శ్రీ ముత్తయ్య శెట్టి కుటుంబ సభ్యుల తరపున బసవయ్య మరియు శ్రీనివాసులు,నరేష్ లు మూడు లక్షల రూపాయలను ఆలయ కమిటీ పెద్దలు వి చంద్రశేఖర్ రెడ్డి కి గ్రామ పెద్దలకు బుధవారం రోజు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ముద్దయ్య శెట్టి కుటుంబ సభ్యులను సన్మానించారు ఇదే విధంగా ఆలయ కమిటీకి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బండలయ్య స్వామి ఉర్సు ఉత్సవాలు



ఆత్మకూర్ మార్చ్ 26 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గోపన్ పేట గ్రామంలో వెలసిన మహబూబ్ సుహాని మరియు బండలయ్య స్వామి ఉర్సు ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎండి బషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27వ తేదీన గంధం 28వ తేదీన ఉర్సు షరీఫ్ 29వ తేదీన ఫాతిమా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాలు బాబుమియా శ్రేష్ట పుత్రుడు బషీర్ అధ్యక్షతన జరుగుతాయని కావున ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు షరీఫ్ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## నేడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రక్తదాన శిబిరం

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు**



ములుగు జిల్లా, మార్చి 26 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని యువత, ఉద్యోగస్తులు, పాత్రికేయులు రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిలుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు పేర్కొన్నారు.

# పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలి : కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, మార్చి 26 (తీన్మార్ న్యూస్): పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో బుధవారం "ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్ సి ఐ ఎం ఎస్ ఎస్ ఈ ఈ -2025) అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా. బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సదస్సులో ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచంలో సుస్థిరాభివృద్ధి సాధించుటకు వివిధ రకాల శక్తి వనరులను సంరక్షించుకోవడానికి, మరియు పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలని, దాని కోసం మెటీరియల్ సైన్స్ దోహద పడుతుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు సృజనాత్మక ఆలోచనావిదానాలతో సుస్తిరాభివృద్ధిలో భాగం కావాలని, వివిధ రకాల నైపుణ్యాలను వినియోగించుకొని లెర్న్ ఇట్ బై డూ ఇట్ అనే భౌతిక శాస్త్ర భావన ద్వార అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ గారు కళాశాలను సందర్శించి కళాశాల గురించి ప్రస్తావిస్తూ నాక్ ఏ ప్లస్ ప్లస్ లేదా ఎక్సలెన్స్ గ్రేడ్ రావడానికి కావలసిన అన్నిరకాల వసతుల కల్పన,ముఖ్యంగా కళాశాల అదనపు తరగతి గదులు, కళాశాలకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాల ఏర్పాటు, కళాశాలలో బొటానికల్ గార్డెన్ నిర్మాణం , విద్యార్థులకు వైద్య వసతి,సోలార్ ఎనర్జీ కల్పన, మంచినీటి సౌకర్యం, ఇంకుడు గుంతల ఏర్పాటు, అడ్వాన్స్ కంప్యూటర్ లాబ్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామనీ అట్లాగేకళాశాల వసతి గృహం పై అదనపు అంతస్తు నిర్మాణం




కోసం సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వంతో మాట్లాడి సహాయం చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మెటీరియల్ సైన్స్ లో నూతన ఆవిష్కరణల ద్వార వివిధ శక్తి వనరులను, పర్యావరణమును పరి రక్షించుకోవాలని అన్నారు. వరంగల్ ఎన్ ఐ టీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి.హరినాథ్ కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేస్తూ మెటీరియల్ సైన్స్ ను వినియోగించుకొని వివిధ రకాల ప్రాణుల ఆకారాల మాదిరితో బుల్లెట్ ట్రెయిన్, అత్యాధునిక వాహనాలను తయారుచేయడం జరిగిందన్నారు. సదస్సు కన్వీనర్ %ిడ% అర్గనైజింగ్ సెక్రటరీ డా. పి.అరుణ జాతీయ కాన్ఫరెన్స్ యొక్క ప్రాధాన్యతను తెలియస్తూ పర్యావరణ స్పృహ సుస్తిరాభివృద్ధిలో నూతన సాంకేతికతలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఉపయోగపడుతున్నాయని అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన వరంగల్ ఎన్ వై కె డిప్యూటీ డైరెక్టర్ సి హెచ్ అన్వేష్ మాట్లాడుతూ వివిధ రకాల స్కిల్స్ పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు శాస్త్ర విజ్ఞాన రంగంలో అగ్రగామిగా నిలవాలనీ,ఎలాన్ మస్క్ లాంటి ప్రపంచ దిగ్గజాల ఆలోచనా ధోరణిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు ఫిజిక్స్ జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు. ఈ సదస్సులో 120 మంది రాసిన పరిశోధక పత్ర వ్యాసాలను ఐ ఎస్ బి ఎన్ తో సావనేర్ ను కలెక్టర్ అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం అతిథులను పుష్పగుచ్చం, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు, పరిశోధకులు, ఔత్సాహికులు టెక్నికల్ సేషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ప్రత్యేకమైన ప్రదర్శనను ఏర్పాటు చేయగా ఇది అందరినీ అలరించింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీనర్ శ్రీమతి ఈ. కవిత, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ, అధ్యాపకులు హెప్సిబా,ప్రవీణ్ కుమార్ , పద్మ, సుజాత, మధు, సారంగపాణి, రత్నమాల, సునీత, శ్రీలత, ఉదయశ్రీ, ప్రశాంతి, లక్ష్మీకాంతం, యుగంధర్, రాజు, రమేశ్ కుమార్, రాజిరెడ్డి, రాజేశ్వరి, మమత, బాలరాజు, లకన్ సింగ్, సుభాషిణి, సుమలత, సమత, సురేష్, రాజ్ కుమార్, భారతి, కృష్ణ, మరియు భోధన బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 26 (తీన్మార్ న్యూస్): యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారు లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీలు యువతి, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 75 రకాల యూనిట్ల ఏర్పాట్లుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డిఆర్డీవో ఉంటారని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతి యువకులు వెబ్సైట్ అధికారిక https://tgobmms.gg.gov.in ఆన్లైన్ దరఖాస్తు చేయాలని, ప్రింట్ తీసిన దరఖాస్తును ఎంపిడిఓ, మున్సిపల్ పరిధిలో. మున్సిపల్ కమిషనర్ కు అందచేయాలని తెలిపారు. జిల్లాకు చెంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారై, పరిమిత ఆదాయ వనరుల గల బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ యువత రేషన్, పాన్ కార్డు ఫోన్ నెంబర్, ఫొటో, ఆధార్ కార్డ్, కుల, ఆదాయ, ధ్రువీ కరణ పత్రాలను దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరు తేదీ 5.04.2025 వరకు ఉందని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టరులు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారు లు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ హత్య చేసిన నిందితులను శిక్షించాలి

**యునైటెడ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ నాయకులు టిఎస్ క్రిస్టఫర్**



నల్గొండ, మార్చి 26 (తీన్మార్ న్యూస్): పాస్టర్ ప్రవీణ్ హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి. ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి జిల్లా కొవ్వూరు సమీపంలో రెవరెండ్ డాక్టర్ ప్రవీణ్ పగడాల పాస్టర్ ను అతి దారుణంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని నలగొండ యునైటెడ్ క్రిస్టియన్స్ నల్గొండ అసోసియేషన్ నాయకులు టిఎస్ క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ క్లాక్ టవర్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ హత్య జరిగిన ప్రాంతంలో ఉన్న సిసి ఫుటేజ్ లను భద్రపరిచి వారిలో ఉన్న నిందితులను ఎంతటి వారైనా శిక్షించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఇలాంటి పాశవిక చర్యలు, అనాగరిక చర్యలు కొనసాగకుండా తగిన బుద్ధి చెప్పాలని రెండు రాష్ట్రాలలో ఇలాంటి హత్యలు ఇంతవరకు జరగలేదని ఇకపై ఇలాంటి హత్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రపంచ క్రైస్తవులంతా ఈ ఘటనను ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు రేకల భద్రాద్రి, ఏఐసిసి స్టేట్ పొలిటికల్ జనరల్ సెక్రెటరీ పసల శౌరయ్య, పాస్టర్లు బి ప్రవీణ్ కుమార్, కట్ట మోజెస్, జాకబ్, బి ప్రదీప్ సామ్యూల్, ఆశీర్వాదం, అభిషేక్ పాల్, ఆర్ కిరణ్ కుమార్, ఐజాక్ రామ్, సాలమన్, సుందర్, కత్తుల సంజీవ, మోహన్ రావు, నతానియల్, శాంసన్, ఆశయ్య, ప్రవీణ్ కుమార్, జేమ్స్, ఆనందం, ఎస్పీ జయప్రకాష్, ఆర్ పి అబ్రహం, జెడి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెపా క్యాలెండర్ ఆవిష్కరణ

**పార్టీ సిద్ధాంతాలు వేరైనా, జాతి సిద్ధాంతం కోసం పని చేయాలి**

**అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మెపా జిల్లా అధ్యక్షులు**

**బండి రాజు ముదిరాజ్ మెపా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు**




ములుగు, మార్చి 26 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో ఉగాది పర్వదిన నూతన సంవత్సరం సందర్భంగా మెపా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెపా ములుగు జిల్లా అధ్యక్ష, గౌరవ అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ విచ్చేసి మెపా వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం జాతినుద్దేశించి కిషన్, రాజు సంయుక్తంగా మాట్లాడుతూ మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదేశానుసారం. ముదిరాజ్ మహనీయులను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలను కొనసాగించాలని, మేమెంతో మాకు అంత అంటూ ఐక్య నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రం లో వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పార్టీ సిద్ధాంతాల కంటే, జాతి సిద్ధాంతం, జాతి రిజర్వేషన్, రాజ్యాధికారం కోసం ఏకతాటిపైకి రావాలని, పార్టీలు వేరైనా ముదిరాజ్ ల జెండా, ఎజెండా ఒకటే కావాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీలలో ఉన్న ముదిరాజ్ రాష్ట్ర నాయకులను కించపరిచే వాఖ్యలు అగ్రకులాలు చేసినచో జాతి బిడ్డలందరూ ఖండించాలని అన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి బిడ్డల శ్రేయస్సుయే మెపా ధ్యేయమని, విద్యా, ఉద్యోగ, సాధికారత కోసం మెపా ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఐక్యంగా కలిసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్ ముదిరాజ్, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోర రాజయ్య ముదిరాజ్, జొజ్జ సిద్దార్థ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, నూనె అశోక్ ముదిరాజ్, పల్లెబోయిన రఘు ముదిరాజ్, వెంగళ గణేష్ ముదిరాజ్, బుస్స కుమార్ ముదిరాజ్, వెంగళ రాజు కుమార్ ముదిరాజ్, సాధినేని శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం

జనగామ జిల్లా, మార్చి 26 (తీన్మార్ న్యూస్): 4వ రోజు పదవ తరగతి గణితం పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తెలియజేశారు. 26, మార్చి 2025 నాలుగవ రోజున జరిగిన గణితం పరీక్ష మొత్తం 41 పరీక్షా కేంద్రాలలో జరిగిన గణితం పరీక్షకు జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 6238 మంది విద్యార్థులకు గాను 6233 మంది విద్యార్థులు హాజరయ్యారని ఐదుగురు విద్యార్థులు అనుపస్థితి కావడం జరిగిందన్నారు. హాజరు శాతం 99.92గా నమోదైనట్లు తెలిపారు. అలాగే ప్రైవేటు (ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థులు) ఇద్దరు హాజరవ్వడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు ఎస్. శ్రీనివాసాచారి జాఫర్గడ్, పాలకుర్తి లలో నాలుగు పరీక్ష కేంద్రాలను సందర్శించారని, అలాగే ప్రత్యేకత బృందాలు ఏడు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి. రవికుమార్ జనగామలో గల రెండు కేంద్రాలను పరిశీలించారని, నేటి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తెలిపారు.

# కేటీఆర్‌పై అక్రమ కేసులు సహించం

**తప్పు కప్పి పుచ్చుకునేందుకే ఎస్సి ఎస్టి కేసు**

**ప్రభుత్వ వైఫల్యం ఎత్తి చూపితే కేసులు పెడతారా..?**

**పది ప్రశ్నపత్రం లీకేజి నిందితులు వీరేషం అనుచరులు కాదా.?**

**కేసులతో గొంతు నొక్కలేరు.. నిర్బంధాలకు భయపడేది లేదు**

**మీడియాతో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**




నల్గొండ, మార్చి 26 (తీన్మార్ న్యూస్): నల్లగొండ బిఆరెఎస్ జిల్లా కార్యాలయం లో కేటీఆర్ పై అక్రమ కేసులపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ పదవ తరగతి లీకేజీ కేసులో స్థానిక ఎమ్మెల్యే వీరేశం అనుచరులే ఉన్నారు. దాని వెనక వీరేశం హస్తం ఉన్నదని మా అనుమానం ఉందని వ్యక్తం చేయడం జరిగింది. ఉగ్గిడి శ్రీనివాస్ ఎమ్మెల్యే డ్రైవర్ నే దీని వెనక అసలు సూత్రదారి. అతన్ని ఆ కేసు నుంచి ఎమ్మెల్యే బెదిరింపులతో పోలీసులు తప్పించారు. నిందితులు స్కూల్ యాజమాన్యలతో భారీ మొత్తంలో ప్యాకేజీ మాట్లాడుకుని డైలీ పేపర్ లీకేజీ చేసేందుకు కుట్రలు చేశారు. ఒక అమ్మాయిని బెదిరించి పేపర్ లీక్ చేయాలని ప్రయత్నం చేశారు. నకిరేకల్ లో దాడులు, దౌర్జన్యాలు, ఆక్రమణలు చేసే నైజం వీరేశం మనుషులకే ఉన్నది. పేపర్ లీకేజి వ్యవహారంలో కూడా ఇతరులకు ధైర్యం లేదు. ఏది చేయాలన్న వీరేషానికి, వాళ్ళ మనుషులకే సాధ్యం. అని తెలియజేశారు. అలాంటిది మీ వాళ్ళు కాకుండా ఎవరూ.. పేపర్ లీక్ కు సాహసం చేస్తారని ప్రశ్న. దీనిపై ఒక పేపర్ లో వచ్చిన క్లిపింగ్ నూ కేటీఆర్ షేర్ చేశారు. ఇది ఎంతవరకు సహజసం దీని ఆధారంగా కేటీఆర్ పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేస్తారా. ఈ యొక్క కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని దీనితో పాటు అదే పోలీస్ స్టేషన్ లో మరో రెండు కేసులు పెడతారా ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా... కేటీఆర్ నూ చూస్తే ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి ఉచ్చ పడుతుంది. పోలీసులను బెదిరుస్తూ అక్రమ కేసులు పెట్టారు. ఎస్సి ఎస్టీ కేసు ఎలా పెడతారు. అని ఎద్దేవ చేశారు. సీఎం మెప్పు కోసం ఎమ్మెల్యే ఇక్కడ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. తెలియజేశారు. అజ్ఞతం నుంచి వీరేశం బయటకు వచ్చిందే... టీఆరెఎస్ తో కదా నీ యొక్క ఎమ్మెల్యే భిక్ష బిఆర్ఎస్ తోనే కాదా టీఆరెస్ లో పని చేసి వెళ్లిన వేరేశం కు కేటీఆర్ నె విమర్శించే స్థాయి లేదు. ఇటీవల ఒక సందర్భంగా సీఎం కు స్వీట్ పెట్టబోతే నెట్టేసింది నిజం కాదా... సీఎం పై ఎందుకు ఎస్సి ఎస్టీ కేసు పెట్టావో చెప్పాలి. ప్రతీ దానికి కేసులు పెట్టడం వీరేశం కు ఫ్యాషన్ గా ఫీల్ అవుతున్నాడు. కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు బుద్ది చెప్పడం ఖాయం. పోలీస్ అధికారులు కూడా అక్రమ కేసులపై ఆలోచించాలి. చట్టాన్ని కాపాడేలా చూడాలి. కాంగ్రెస్ నేతల దాడులను, దౌర్జన్యలను తిప్పి కొట్టె రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఎన్ని కేసులు పెట్టినా బిఆరెస్ పార్టీ భయపడబోదు. అక్రమ కేసులు ఎదుర్కొంటూ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాము తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

- ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు
- రేవంత్ మంచోడు కాబట్టే.. మీరు మాట్లాడుతున్నారు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్, మార్చి 26:** అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు. పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ పీసీసీ పదవిని రూ. 50 కోట్లకు కొన్నడని కోమటి రెడ్డి అన్నాడని కెటిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మీకు నాయకుడే లేడు.. సభకు రావడమే మానేశారని తెలిపారు. ప్రజల సమస్యలు చెప్పడానికి సభకే రావడం లేదు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు. లేకుంటే నిన్నటి నుంచి ఒకలెక్కా.. ఇవ్వాల్టి నుంచి ఇంకో లెక్క అన్నట్టు ఉ ఒడేది. సైరన్ సప్పుడు లెకుండా తిరుగుతున్నారు కాబట్టి వాళ్ళు అంత పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ లీడర్లు అందరి ఫోన్లు ట్యాప్ చేసి అధికార దాహానికి బలై పోయారు. అహంకారంతో సాగింది బీఆర్ఎస్ పాలన.. మేము ఆరుగురం ఉన్నప్పుడు మా గొంతు నొక్కారు. సభ మీ సొంతమా అని అడిగారు. ఇప్పుడు నేను అడుగుతున్న.. సభ మీ సొంతమా మరి.. వచ్చినప్పటి నుండి ఒకటే గొడవ.. మీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.. ఆ టైమ్ ప్రజల కోసం కేటాయిస్తే చాలు అని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

- శాంతిభద్రతల విషయంలో రాజీలేదు
- గత బిఆర్ఎస్ భుత్వం లాగా వ్యవహరించడం లేదు
- శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, మార్చి 26 :** శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూఆర్‌కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉపయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఇతర మెట్రో సిటీలతో పోల్చితే.. మన ట్రాఫిక్ నియంత్రణ బాగుందని అన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు.

# మాజీ సర్పంచ్ హత్య కేసులో నిర్లక్ష్యం

**సూర్యాపేట డీఎస్పీ రవిపై వేటు**

**సూర్యాపేట, మార్చి 26 :** సూర్యపేట డీఎస్పీ రవిపై వేటు పడింది. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాలలో ఇటీవల జరిగిన గ్రామ మాజీ సర్పంచి మెంచు చక్రయ్య గౌడ్ మర్డర్ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పోలీస్ ఉన్నతాధికారులు డీఎస్పీపై చర్యలు తీసుకున్నారు. ఆయనను డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఐజీ సత్యానారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో నిర్లక్ష్యం వహించిన తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్ ను బదిలీ చేయగా ఎస్ఐకి మెమో జారీ చేశారు. సూర్యాపేట ఇన్ చార్జ్ డీఎస్పీగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. మార్చి 17 న సూర్యాపేట జిల్లాలో మాజీ సర్పంచ్ మెన్చు చక్రయ్యను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెన్చు చక్రయ్య మార్చి 21న ఉదయం పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని తిరిగి వస్తూ గ్రామ శివారులోని ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకోగానే గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ చక్రయ్య కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనాస్థలానికి చేరుకొని చక్రయ్యను సూర్యాపేట హాస్పిటల్‌కు తరలించగా ట్రీ-ట్‌మెంట్ తీసుకుంటూ చనిపోయాడు. మాజీ సర్పంచ్ చక్రయ్యగౌడ్ హత్య కేసును త్వరలో ఛేదిస్తామని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ హెచ్చరించారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కేస్తున్నారు

- సభా నిబంధనలకు విరుద్ధంగా సిఎం ప్రకటన
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు
- అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు



**హైదరాబాద్, మార్చి 26:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరుగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు- ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కొట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు.




# చేతగాకపోతే తప్పుకోవడం మేలు

**దోచుకోవడం.. దాచుకోవడం కాంగ్రెస్ నైజం**

**ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట,మార్చి 26:** కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాళేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశాడని.. కాంగ్రెస్ వచ్చాక ఆర్థిక రంగం మొత్తం కుదేలై వెనకబడే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీ జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ పదేళ్ల కష్టం నామరూపల్లే లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.. చివరి పంటకు సాగుకైన నీటిని విడుదల చేయాలన్నారు.

# రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం

**30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 26:** రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

# భూభారతిపై వాడీవేడి చర్చ

**వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్**

**హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు. భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మేము వచ్చే ఎన్నికల్లో భూ భారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం.. బీఆర్ఎస్ ధరణి పేరుతో ఎన్నికలకు వెళ్తారా? అని ప్రశ్నించారు. మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు.. ధరణి తెచ్చి రూల్స్ అసలు ఫ్రేమ్ చేయలేదు.. మేము చట్టం తెచ్చి రూల్స్ సిద్ధం చేస్తున్నాం.. మీరు మాకు చెప్పడం ఎందుకు అని ప్రశ్నించారు. పేదలకు మేము ఇందిరమ్మ ఇండ్ల ఇస్తున్నాం.. వాళ్ళ మాదిరిగా మేము పార్టీల కార్యకర్తలు ఇవ్వం అని తెలిపారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇక, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ సర్పంచ్.. మీలాగా బీఆర్ఎస్ నాయకులను పెట్టలేదు.. సభను పడే పదే తప్పుదోవ పట్టిస్తున్నారు అని మంత్రి పొంగులేటి తీవ్రంగా మండిపడ్డారు.



# పర్యావరణ విధ్వంసం!

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్టాల్రు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్టాల్ర్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లు పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుద్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది. ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా.. భూగర్బ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి.

# నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

## వందశాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు





**హైదరాబాద్, మార్చి 26:** తెలంగాణ రాష్ట్రంలో యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు ప్రత్యేకంగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం సహాయం చేయడానికి ప్రభుత్వం వివిధ చర్యలను అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మండలాలు, సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50 వేల విలువైన యూనిట్లకు 100 శాతం రాయితీ కల్పిస్తారు. ఈ పథకం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విధివిధానాలు ఇలా ఉన్నాయి. కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం యూనిట్లలో 25 శాతం మహిళలకు.. దీనిలో వితంతు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్నవారికి.. స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసి.. సంబంధిత పత్రాలను జతచేసి మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయాలి. ఇటువంటి పథకాల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయల కుటుంబ ఆదాయం, పట్టణాల్లో 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారు ఈ పథకంలో భాగస్వామి కావచ్చు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలు జతచేయాలి. వాటిలో రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి. ఎంపికైన వారికి 15 రోజుల పాట ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత యూనిట్లను మంజూరు చేసి.. అవసరం అయిన వారికి సహాయం చేస్తారు. ఇక యూనిట్ గ్రౌండ్ చేసిన వారికి ఆరు నెలల నుంచి ఏడాది వరకు నిపుణుల ఆధ్వర్యంలో సాంకేతిక శిక్షణ ఇస్తారు. వ్యవసాయం కాకుండా ఇతర పథకాలకు దరఖాస్తు చేసిన వారి వయస్సు 21 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. వ్యవసాయ పథకాలకు అయితే 21 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు అర్హులు. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. ఏప్రిల్ 5 చివరి తేదీగా నిర్ణయించారు. తర్వాత ఏప్రిల్ 6 నుంచి 20 వరకు మండలస్థాయి కమిటీల ద్వారా అర్హులను ఎంపిక చేస్తారు. జూన్ 2 తర్వాత అర్హులకు మంజూరు పత్రాలు జారీ చేస్తారు.



# పోలీసుల నిర్లక్ష్యం

## విద్యార్థికి పదిలక్షల ఫైన్

## కోర్టు సమన్లతో ఖంగుతిన్న విద్యార్థి


**గాంధీనగర్:** సాధారణంగా హెల్మెట్ పెట్టుకోకుండా పోలీసులకు దొరికితే 500 నుంచి రూ.1000 వరకు ఫైన్ ఉంటుంది. కానీ, ఓ విద్యార్థికి మాత్రం పోలీసులు ఏకంగా రూ10 లక్షల ఫైన్ వేశారు. అంత పెద్ద మొత్తంలో ఫైన్ పడటం చూసి అతడు షాక్ అయ్యాడు. ఈ సంఘటన అహ్మదాబాద్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. ఆ వివరాల్లోకి వెళితే.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన అనిల్ హాదియా. అనే లా విద్యార్థి బైకు మీదే లా కాలేజీకి వెళుతూ ఉంటాడు. గతేడాది ఏప్రిల్ నెలలో కూడా హెల్మెట్ లేకుండా బైకు నడుపుకుంటూ కాలేజీకి వెళుతూ ఉన్నాడు. శాంతిపుర ట్రాఫిక్ సర్కిల్ దగ్గర ట్రాఫిక్ పోలీసులకు దొరికాడు. దీంతో పోలీసులు అతడికి ఫైన్ వేశారు. కొద్దిరోజుల తర్వాత అతడి ఇంటికి కోర్టు సమన్లు వచ్చాయి. హెల్మెట్ లేకుండా బైకు నడిపినందుకు గాను.. రూ.10,00,500 కట్టాలని అందులో ఉంది. దీంతో అతను అనిల్‌ను మెట్రోపాలిటన్ కోర్టుతో పాటు పోలీస్ కమిషనర్ దగ్గరకు తీసుకెళ్లాడు. అనిల్ అక్కడ తన గోడు వెల్లబోసుకున్నాడు. పోలీస్ కమిషనర్ ఈ ఘటనపై ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. రూ.500కు బదులుగా రూ.10,00,500 అని తప్పుగా పడినట్లు తేలింది. దాన్ని సరిచేస్తామని అధికారులు అనిల్‌కు భరోసా ఇచ్చారు. దీంతో అనిల్ ఊపిరి పీల్చుకున్నాడు.



# త్వరలో పంబన్ బ్రిడ్జి ప్రారంభోత్సవం

**చెన్నై,మార్చి 26:** తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయన తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# అప్సర హత్యకేసులో పూజారి సాయికృష్ణకు జీవితఖైదు



**హైదరాబాద్, మార్చి 26 :** సరూర్‌నగర్ అప్సర హత్య కేసులో పూజారి సాయికృష్ణకు జీవత ఖైదు విధించింది రంగారెడ్డి కోర్టు. అప్సరను ప్రేమంచి.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. మోసం చేశాడు పూజారి. అప్సరతో నాలుగేళ్లపాటు ప్రేమయాణం సాగించాడు. పెళ్లి చేసుకోమని వెంటపడటంతో.. శంషాబాద్ ప్రాంతంలో హత్య చేసి.. మ్యాన్‌హోల్‌లో మృతదేహాన్ని పడేశాడు. ఈ కేసులో రంగారెడ్డి కోర్టు నేడు తీర్పు వెల్లడించింది. అతడికి జీవిత ఖైదుతో పాటు.. సాక్ష్యాలను తారుమారు చేసినందుకు అదనంగా మరో ఏడేళ్ల జైలు శిక్షను కూడా విధించింది. వీటితో పాటు.. అప్సర కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన అప్సర డిగ్రీ పూర్తి చేసింది. నటన, మోడలింగ్‌పై ఆసక్తితో ఆమె పలు తమిళ చిత్రాల్లో నటించింది. సినిమా అవకాశాల కోసం ఆమె 2022 ఏప్రిల్‌లో హైదరాబాద్‌కు వచ్చింది. కాశీలోని తన తండ్రి ఒక ఆశ్రమంలో పనిచేస్తున్నారు. తల్లితో కలిసి ఆమె సూరూర్‌నగర్‌లోని ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఆమె తల్లి ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా.. అప్సర దేవాలయాలకు తరచూ వెళ్తూ ఉండేది. ఆ సమయంలోనే అక్కడ పూజారి సాయికృష్ణతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. తనను పెళ్లి చేసుకోవాలని సాయిపై అప్సర ఒత్తిడి తెచ్చింది. పెళ్లి చేసుకుంటే సరి.. లేదంటే ఇద్దరి మధ్య సంబంధాన్ని భయటపెడతానంటూ ఆమె బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు చెప్పారు. ఈ విషయం భయటపడితే పరువు పోతుందని భావించిన సాయి.. హత్యకు ప్లాన్ చేశాడు. నాలుగు సార్లు హత్యకు ప్లాన్ చేసినా.. వర్కౌట్ కాలేదు. ఐదోసారి 2023 జూన్ 3వ తేదీన .. కోయంబత్తూరు వెళ్తున్నట్లు.. విమాన టికెట్లు కూడా తీసుకున్నానని నమ్మించాడు. దీంతో ఆమె తమ లగేజీతో సహా ప్రయాణానికి సిద్ధం అయింది. ఆమె తల్లికి శంషాబాద్‌లో దించి వస్తానని చెప్పి తన కారులో తీసుకెళ్లాడు. అక్కడ రాత్రి 11 గంటల సమయంలో.. సుల్తాన్‌పల్లిలోని గోశాల వద్దకు వెళ్లారు. అక్కడ కొంతసేపు గడిపారు. అక్కడే అతడు ఆమెకు కంటపడకుండా.. బెల్లం దంచే రాయిని తన కారులో వేశాడు. జూన్ 4 తెల్లవారు జామున.. గోశాల సమీపంలోని నర్కుడలోని ఓ వెంచర్ వద్దకు చేరారు. ఆమె నిద్రలోకి వెళ్లగానే.. కారు సీటు కవర్‌ను ఆమె ముఖంపై వేసి ఊపిరాడకుండా చేశాడు. అప్పటికే తన కారులో ఉంచిన బెల్లం దంచే రాయిని తీసుకొని.. ఆమె తలపై పదిసార్లు బలంగా కొట్టాడు. దీంతో ఆమె అక్కడికక్కడే ఊపిరి వదిలింది. మృతదేహంపై కారు కవర్ కప్పి.. అక్కడే కారును పార్కు చేసి.. ఏమి తెలియకుండా.. ఇంటికి వచ్చేసి రోజూవారీ కార్యకలాపాల్లో నిమగ్నం అయ్యాడు. రెండు రోజుల తర్వాత ఆమె మృతదేహాన్ని కవర్‌లో చుట్టి.. సరూర్‌నగరలోని మైసమ్మ ఆలయ సమీపంలోని మ్యాన్‌హోల్‌లో పడేశాడు. అక్కడ వాసన వస్తున్నట్లు గమనించిన అతడు రెండు ట్రక్కుల ఎర్రమట్టి తెప్పించి.. మ్యాన్‌హోల్‌లో వేయించాడు. అంతేకాదు.. దానిపై కాంక్రీట్ వేసి పకడ్బందీగా మూసేశాడు.

# బతుకు నావను ఈదే ధైర్యం ఉండాలి!



ఆధ్యాత్మికం

**తిరుమల,మార్చి26 :** కష్టాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. జీవితం అంటే వడ్డించిన విస్తరి కాదు. ఎప్పుడు ఎలాంటి ఉపద్రవం వస్తుందో ఊహించడం కష్టం అందువల్ల కష్టాలను తట్టుకుని నిలబడే ఆత్మసథయిర్యం కలిగి ఉండాలి. కుంగిపోతే మనలను ఎవరూ కాపాడలేరు. పదమూడేళ్లు అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాత వాసం..బతుకంతా అడవుల పాలు. అయినా సరే పాండవులు బతికారు. అరణ్యవాసంతం తరవాత శ్రీరాముడు చక్కగా రాజ్యం పాలించాడు. అడవుల్లో ఉన్నా, రాజ్యాధికారంలో ఉన్నా ఒకేలా ఉండాలని ఈ రెండు పురాణాలు మనలను గుర్తు చేస్తుంటాయి. ఎవరు ఈ బతుకును వద్దన్నారు? చాకచక్యంగా జీవిత నావను నెట్టుకుపోతే ప్రయాణ దూరం తగ్గిపోతుంది. లక్ష్యం చేరువవు తుంది. అన్నీ ఉన్న వాళ్లు బతుకుతారు. ఏమీ లేనివాళ్లు సైతం బతుకుతారు. కళ్లులేనివారు, కాళ్లులేనివారు కూడా అద్భుతాలు చేస్తున్నారు. సర్వాంగాలతో చక్కటి శరీరం ఇచ్చిన సర్వేశ్వరుడికి మనం ఎంతో రుణపడి ఉండాలి. మరణం గురించి పదేపదే ఆలోచించనక్కర్లేదు. మరణం బతుకు రహస్యం ముడి విప్పుతుంది. బతుకు జీవనసారం అనుభవంలోకి తెస్తుంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యను నల్ల బల్ల మీద నుంచి తుడిచి వేస్తే సమస్య పరిష్కారం కాదు. శోధించి, సాధించాలి. జీవించి చూపించి, సత్యాన్ని సాధించాలి.చెట్లు పైకి ఎదుగుతాయి. నిన్నటి వరకు పాకే పిల్లాడు ఈ రోజు నడుస్తాడు. సన్నటి పాయలుగా పారే నది, ప్రవహించి ప్రవహించి సముద్ర రూపం పొందుతుంది. గొప్పగా బతకడంలోనే బతుకు రహస్యం బోధ పడుతుంది. దివ్యంగా బతకడంలో జీవన పరమార్థం నెరవేరుతుంది. బతకడం ఎవరూ నేర్పనక్కర్లేదు. శరీరంలో, మనసులో, ఆత్మలో బతుకు విత్తనం ఎప్పుడో వేశాడు ఆ పైవాడు. దాని మీద ఆనందం అనే ఎరువు వేసి, సంతోషం అనే నీళ్లు జల్లుతూ ఉండాలి. అప్పుడు బతుకు వృక్షం పచ్చగా ఎదుగుతుంది. మనం వృక్షాలుగా మారితే చిలుకలు వాటంతట అవే వచ్చి వాలుతాయి. కోకిలలు చెట్లను వేదికలు చేసుకుని కచేరీలు చేస్తాయి. బతుకు ఒక పాట. హాయిగా పాడుకోవాలి. బతుకు ఒక ఉత్స వం. ఆనందానికి అర్థం చెప్పాలి. విషాదంగా ఉండటం ఆధ్యాత్మికత అని ఎవరూ చెప్పలేదు. విషాదాన్ని జీవితం నుంచి తరిమికొట్టడమే దివ్యమైన జీవితం! అజ్ఞానమే బతుకును అవగాహనకు రానివ్వకుండా చేస్తుంది. మొత్తం బతుకంతా బతకడానికే వచ్చింది. ఏదో ఒక పడవ తీసుకుని, ఎవరికి వారే సరంగులై నది దాటి ఒడ్డు చేరుకోవాలి. మరో ప్రయాణం మొదలు పెట్టాలి. ఈ యాత్ర ఆగదు. ఇది బతుకు యాత్ర..

# త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం

## మండుటెండల్లో రాజకీయ నేతలకు పరీక్ష



**హైదరాబాద్, మార్చి 26 :** త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం సాగుతోంది. అలాగే మంత్రివర్గ విస్తరణ కూడా జరుగనుందని ప్రచారం సాగుతోంది. అనేక హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న అధికార కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతోంది. మొన్నటి ఫిబ్రవరిలో అని ఊరించారు. బిసి, ఎస్సీ రిజర్వేలషన్లపై హామీలను నెరవేర్చామని అంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలని చూస్తోంది. ఇప్పుడు రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా ఉందని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్న భావనలో బిఆర్ఎస్, బిజెపి నేతలు ఉన్నారు. అందుకే ఏప్రిల్, మేలో స్థానిక ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. మండుటెండలు తెలంగాణతో పాటు ఎపిలోనూ వివిధ పార్టీల కార్యకర్త లకు పరీక్ష పెట్టబోన్నాయి. అన్ని పార్టీలు కూడా ఆందోళనలకు సిద్ధం అవుతున్నాయి. స్థానపిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఇందుకోసంవివిధ కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాయి. వచ్చే నెలలో బిఆర్ఎస్ వార్షికోత్సవం ఉంది. అలాగే కెటిఆర్ పాదయాత్రను ప్రకటించారు. కాంగ్రెస్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది. ఎపిలో టిడిపి కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో పలు కార్యక్రమాలు చేయనుంది. ఈ క్రమంలో పార్టీల్లో ఉన్న కార్యకర్తలంతా ఎండల్లో పడి పోరాడాల్సి ఉంటుంది. ఎండలు ఆందోళనకరంగా పెరుగుతున్న దశలో పార్టీల కార్యక్రమాలుమరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రజలు ఇంటిపట్టున ఉండి దూరంగా ఉందా మనుకున్నా రాజకీయాల కారణంగా బయటకు రాక తప్పని పరిస్థితులు వస్తున్నాయి. వంసస ఆందోళనతో అధికార పార్టీతో పాటు అనేక పార్టీల కార్యకర్తలు నానాయాతన పడుతున్నారు. మార్చి ఎండలే కదా అని సర్దుకున్నా ఇప్పుడు మండుటెడల్లో ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ఎక్కడ వెనకబడి పోతామో అన్న భయంతో నేతలు కార్యకర్తలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. దీనికితోడు రేపటి రాజకీయ పోరాటాలకు ఇప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. అన్ని పార్టీలు మళ్లీ పోటీకి సమాయత్త మవుతున్నాయి. స్థానిక గెలుపు గుర్రాలను బరిలో దించి పాగా వేసేందుకు వ్యూహారచన చేస్తున్నాయి. ఇప్పటి నుంచే పట్టుపెంచు కునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాలు రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. మరోవైపు ఎండలతో కార్యకర్తలు వాపోతున్నారు. వేసవిని తలచుకుంటేనే భయం వేస్తోందని అంటున్నారు. మొత్తంగా రాజకీయాపార్టీలు తమాందోళనా కార్యక్రమాలతో ఎండలకు మించి పరీక్ష పెడుతున్నాయి. మళ్లీ పార్టీల హడావిడితో తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలు కానుంది. సర్పంచ్ ఎన్నికలంటే జిల్లాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వామపక్ష నేతలు కూడా మెల్లగా తమ గళాన్ని పెంచారు. ఒకేసారి అన్ని పార్టీలు రోడ్లపైకి వస్తుండడంతో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార పార్టీకి ధీటుగానే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బీజేపీలు సిద్ధమవుతు న్నాయి. రాష్ట్ర నేతలు, మంత్రులు కావాలనే కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. పోటీగా జిల్లాల్లో సమావేశాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు పార్టీల నేతలు రైతులను మోసం చేసాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మొత్తంగా అన్ని పార్టీల కార్యకర్తలు రానున్న ఎన్నికలు ఎండలను లెక్క చేయకుండా రోడ్డెక్కాల్సిన ఆగత్యం ఏర్పడింది.

# ఉపాధి కూలీలకు అండ

## పని క్షేత్రాల్లో రక్షణ చర్యలు



**నిజామాబాద్, మార్చి 26:** జిల్లాలో వేసవి నిబంధనలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామసభల్లో గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్‌లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, దంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు. కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కూలీలకు పనిరోజులు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు గ్రామాల్లో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తాయి. జూన్‌నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. వేసవిలో గ్రామాల్లోని పేదలు వ్యవసాయ కూలీలు పనులు లేకపోవడంతో ఎక్కువ మంది ఉపాధిహామీ పనులపై ఆధారపడుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీపై ఉన్న కోపాన్ని రైతులపై...


### ఎండిపోయిన పంటలను పరిశీలించిన మాజీమంత్రి నీరంజన్‌రెడ్డి

### నీరుఅందక అష్టకష్టాల్లో రైతులు : మాజీ మంత్రి నీరంజన్‌రెడ్డి

**జోగులాంబ గద్వాల, మార్చి 26:** కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌పై ఉన్న కోపాన్ని రైతులపై చూపిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. యాసంగిలో రాష్ట్రంతోపాటు జోగులాంబ గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సమావేశం నిర్వహించకుండా యాసంగి పంటల ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. వరంగల్ డిక్లేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను మూడు ఎకరాలతోనే బందు చేసిందని అన్నారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒట్లు వేసి అటు దేవుళ్లను, ఇటు రైతులను నిండా మోసం చేశాడని ఆరోపించారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రేలంపాడు రిజర్వాయర్‌లో నాలుగు టీఎంసీల నీటిని నిలువ చేసుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ యాసంగిలో రైతులు ప్రభుత్వం, అధికారుల మాటలు విని పంటలు సాగు చేస్తే.. ఆ పంటలకు ప్రస్తుతం నీరులేక ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ పరిధిలో గత 50 ఏళ్ల కాలంలో ఏనాడు కూడా ఇలాంటి పరిస్థితి కనిపించ లేదని మాజీ మంత్రి అన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద 47,000 ఎకరాలలో రైతులు వివిధ పంటలు సాగుచేశారని, ప్రస్తుతం పది రోజులుగా నీరు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఇక్కడి రైతుల పొలాలకు నీరు ఇచ్చి పంటలను కాపాడలేక పోయారని వాపోయారు. ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటే నీటిపారుదల మంత్రి రైతుల బాగోగులు పట్టించుకోకుండా ఆ సీటుపై కన్నేశాడని అన్నారు. పాలమూరు జిల్లా మంత్రికి కక్షలు కార్పణ్యాలపై ఉన్న శ్రద్ధ రైతుల పంటలను కాపాడడంలో లేదని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఓవైపు పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే వారిని పరామర్శించడానికి కూడా ఈ నాయకులకు తీరిక లేదని విమర్శించారు. పదేళ్లలో ఎప్పుడు కూడా రైతుల పంటలు ఎండకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడితే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటలు ఎండడానికి కారణమయ్యాడని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతుల పంటలు కాపాడాలని మాజీ మంత్రి కోరారు.


# అసెంబ్లీలో ఆసక్తిగా మారిన కూనంనేని వ్యాఖ్యలు

## టూరిజంను అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచన




**హైదరాబాద్, మార్చి 26 :** తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో చర్చకు దారితీశాయి. ఆయన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి చేసిన వ్యాఖ్యలు విపరీతంగా ఆకర్షించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 'ఏ ఇజం లేదు.. టూరిజమే ముఖ్యం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో కోపాన్ని కలిగించినప్పటికీ.. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే.. ఖర్చు లేనిది ఏదైనా ఉంది అంటే అది టూరిజమే అని అన్నారు. తెలంగాణలో పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని.. వాటిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి కూనంనేని సూచించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూనంనేని మరిన్ని సూచనలు చేశారు. ఆయన ప్రతిపాదించిన వాటిలో నేలకొండపల్లి, పాపికొండలు, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలని.. ఈ ప్రాంతాలను పర్యాటక హబ్‌లుగా మార్చాలని కోరారు. తెలంగాణలో పర్యా టక రంగం పెరిగితే.. ఆర్థిక వృద్ధి కూడా పెరిగిపోతుందని ఆయన వివరించారు.

# పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తం కావాలి



**కొత్తగూడెం, మార్చి 26:** జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులు హెచ్చరించారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువయ్యారని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్థక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.



# భారత్‌కు కుబేరులు బై బై!

## 22% మంది వలస యోచన

## కోటక్ ప్రైవేట్-ఈవై సర్వే నివేదిక

**ముంబై:** భారత కుబేరుల్లో కనీసం 22 శాతం మంది దేశం వీడాలనుకుంటున్నారట. అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), ఆస్ట్రేలియా, కెనడా దేశాల్లో స్థిరపడాలనుకుంటున్నారు. గోల్డెన్ వీసా స్కీమ్ ఆఫర్ చేస్తున్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు (యూఏఈ) వలస పోయేందుకు కూడా మొగ్గు చూపుతున్నారు. దేశీయంగా జీవన స్థితిగతులు అంత అనుకూలంగా లేకపోవడంతో పాటు ఇతర దేశాల్లో మెరుగైన జీవన ప్రమాణాలు, సులభతర వ్యాపార వాతావరణం వంటి అంశాలు ఇందుకు ప్రధాన కారణమని ప్రముఖ వెల్త్ మేనేజ్‌మెంట్ సేవల కంపెనీ కోటక్ ప్రైవేట్.. అంతర్జాతీయ కన్సల్టింగ్ సేవల కంపెనీ 'ఈవై'తో కలిసి చేపట్టిన సర్వేలో వెల్లడైంది. 150 మంది అత్యంత సంపన్నుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. ఏటా 25 లక్షల మంది భారతీయులు ఇతర దేశాలకు వలసపోతున్నారని ఆ నివేదికలో తెలిపారు. సర్వే ఇతర ప్రధానాంశాలు...

ప్రతి ఐదుగురు అల్ట్రా హై నెట్‌వర్త్ ఇండివిజువల్స్‌లో (యూహెచ్ఎన్ఐ) ఒకరు దేశం వీడే ఆలోచనలో ఉన్నారు. అయితే, భారత పౌరసత్వం కొనసాగిస్తూనే తమకు నచ్చిన దేశంలో ఉండిపోవాలనుకుంటున్నారు.

మెరుగైన జీవన, విద్యా ప్రమాణాలు, ఆరోగ్య సేవల కారణంగా మన శ్రీమంతులు ఇతర దేశాల వైపు ఆకర్షితులవుతున్నారు. సాఫీగా వ్యాపారం చేసుకోగలిగే వాతావరణం మరో ప్రధాన కారణమని సర్వేలో పాల్గొన్న మూడింట రెండొంతుల మంది తెలిపారు.


తమ వలస నిర్ణయాన్ని భవిష్యత్‌పై పెట్టుబడిగా వారు భావిస్తున్నారు. తమ పిల్లలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న కారణంగానూ వారు వలస పోవాలనుకుంటున్నారు.

పారిశ్రామికవేత్తలు, వారసత్వంగా సంపద లభించిన వారితో పోలిస్తే వృత్తి నిపుణులు ఇతర దేశాల్లో స్థిరపడేందుకు అధికంగా మొగ్గు చూపుతున్నారు. వయసు పరంగా చూస్తే, 36-40 ఏళ్ల వారితోపాటు 61 ఏళ్లకు పైబడిన శ్రీమంతులు ఇందుకు అధిక ఆసక్తి కనబరిచారు.

శ్రీమంతుల వలసలను మూలధన తరలింపుగా చూడవద్దని కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రెసిడెంట్ గౌతమి గవాంకర్ అన్నారు. దేశంలోనే నివసిస్తున్న భారత పౌరులు ఏటా 2.50 లక్షల డాలర్ల (రూ.2.15 కోట్లు) వరకే బయటి దేశాలకు తరలించగలరు. ప్రవాస భారతీయులు మాత్రం గరిష్ఠంగా 10 లక్షల డాలర్లు (రూ.8.57 కోట్లు) వరకు తీసుకెళ్లవచ్చున్నారు.

# నిస్సాన్ నుంచి 2 కొత్త కార్లు

## వచ్చే ఆర్థిక సంవత్సరంలో మార్కెట్లోకి



గురుగ్రామ్: జపాన్ కార్ల కంపెనీ నిస్సాన్.. భారత మార్కెట్లోకి 2 కొత్త కార్లను ప్రవేశపెట్టబోతోంది. అందులో 7 సీట్ల సామర్థ్యంతో కూడిన బీ-ఎంపీవీని (మల్టీ పర్పస్ వెహికిల్) కొత్త ఆర్థిక సంవత్సరం (2025-26) తొలినాళ్లలో అందుబాటులోకి తేనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఆ తర్వాత 5 సీట్ల సామర్థ్యంతో కూడిన కాంపాక్ట్ ఎస్‌యూవీని విడుదల చేస్తామని పేర్కొంది. దేశీయ మార్కెట్లో విడుదల చేయనున్న ఈ రెండు కొత్త కార్లను కంపెనీ జపాన్‌లోని యోకోహామాలో ఈ మధ్యనే నిర్వహించిన గ్లోబల్ ప్రొడక్ట్ షోకాజ్ ఈవెంట్‌లో ప్రదర్శించింది. నిస్సాన్ ప్రస్తుతం మాగ్నైట్, ఎక్స్-ట్రయల్ మోడళ్లను మన మార్కెట్లో విక్రయిస్తోంది.

# ఏడు రోజుల లాభాలకు బ్రేక్

## సెన్సెక్స్ 729 పాయింట్ల నష్టం



ముంబై: గత వారం రోజులుగా స్టాక్ మార్కెట్‌లో కొనసాగుతున్న రిలీఫ్ ర్యాలీకి బుధవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ 728.69 పాయింట్ల నష్టంతో 77,288.50 వద్ద ముగియగా నిఫ్టీ 181.80 పాయింట్ల నష్టంతో 23,486.85 వద్ద ముగిశాయి. దీంతో సెన్సెక్స్‌లోని 30 కంపెనీల షేర్లలో 25 కంపెనీల షేర్లు నష్టాలతో క్లోజయ్యాయి. ఉదయం స్వల్ప లాభాలతోనే ప్రారంభమైనా ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా కంపెనీల షేర్లలో లాభాల స్వీకరణ అమ్మకాలు బుధవారం సూచీలను కుంగదీశాయి. గురువారం ముగిసే డెరివేటివ్ కాంట్రాక్టుల సెటిల్‌మెంట్, ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి వచ్చే డోనాల్డ్ ట్రంప్ సుంకాల భయాలు కూడా మార్కెట్‌ను వెంటాడాయి. అమ్మకాల ఒత్తిడి ఇలానే కొనసాగితే గురువారం నిఫ్టీకి 23,300 పాయింట్లు కీలక మద్దతు స్థాయి అవుతుందని భావిస్తున్నారు.

# 'జేఏఎల్'పై అదానీ గ్రూప్ ఆసక్తి

**న్యూఢిల్లీ :** అదానీ గ్రూప్ మరో కొనుగోలుకు సిద్ధమవుతోంది. దివాలా ప్రక్రియలో ఉన్న జైపీ గ్రూప్ కంపెనీ జైప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్) కొనుగోలు కోసం ఆసక్తి వ్యక్తీకరణ బిడ్ సమర్పించింది. అయితే అదానీ గ్రూప్ ఎంత మొత్తానికి ఈ బిడ్ సమర్పించిందీ వెల్లడి కాలేదు. జేఏఎల్ కంపెనీకి సిమెంట్, విద్యుత్, హెూటల్స్, నిర్మాణ, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఉన్నాయి. జేఏఎల్ కొనుగోలు ఈ రంగాల్లో పట్టు మరింత పెంచుకునేందుకు ఉపయోగపడుతుందని అదానీ గ్రూపు భావిస్తోంది. తమ రుణాలు చెల్లించలేక పోవడంతో రుణదాతలు జేఏఎల్‌పై గత ఏడాది జూన్‌లో ఎన్‌సీఎల్‌టీ, అలహాబాద్ బెంచ్‌లో దివాలా పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20 నాటికి జేఏఎల్ రుణదాతలకు దాదాపు రూ.55,493 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది.



# కేకేఆర్‌కు తొలి విజయం

**బౌలింగ్, బ్యాటింగ్లో రాణించిన షారుఖ్ జట్టు**

**రాజస్థాన్ ఖాతాలో వరుసగా రెండో ఓటమి**

**97 పరుగులతో చెలరేగిన కేకేఆర్ ఓపెనర్**




**ఐపీఎల్ సీజన్ ఆరంభ మ్యాచ్లోనే ఓడిపోయిన కోల్కతా జట్టు రెండో మ్యాచ్ లో అదరగొట్టింది. డిఫెండింగ్ చాంపియన్గా బరిలోకి దిగి... ఓటమితో సీజన్ ఆరభించడం ఆ జట్టులో కసిని రేపిందేమో.. బౌలింగ్, బ్యాటింగ్లో సమిష్టిగా రాణించి అద్భుత విజయాన్ని అందుకుంది. గౌహతిలోని బస్పపరా స్టేడియంలో ఇవ్వాళ రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్ కోల్కతా నైట్ రైడర్స్ జట్టు 8 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ జట్టుపై విజయం సాధించింది. ఆర్ఆర్ జట్టుకు ఇది వరుసగా రెండో ఓటమి కావడం గమనార్హం**

ఐపీఎల్ 2025లో భాగంగా రాజస్థాన్ జట్టుతో జరిగిన మ్యాచ్లో కోల్కతా జట్టు 152 పరుగుల లక్ష్యాన్ని సులువుగా ఛేధించింది. రాజస్థాన్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగన కేకేఆర్కు ఓపెనర్లు శుభా రంభాన్ని అందించారు. మొయిన్ అలీకి పెద్దగా బ్యాటింగ్ అవకాశం రాకపోయినా.. డికాక్ మాత్రం చెలరేగిపోయాడు. వీరిద్దరూ కలసి తొలి వికెట్కు 40 పరుగులు జోడించారు. అయితే మొయిన్ అలీ (5) రనౌట్గా వెనుదిరిగి తర్వాత వచ్చిన కెప్టెన్ అజింక్య రహానే.. క్వింటన్ డికాక్ తో కలిసి రెండో వికెట్కు 29 పరుగులు జోడించాడు. రహానే (18) అవ్వుటైన తర్వాత అంగ్ క్రిష్ రఘువంశీ (22) చక్కని తోడ్పాటు అందించాడు. కేకేఆర్ ఇన్నింగ్స్ మొత్తం డికాక్ వన్ మ్యాన్ షోగా మారిపో యింది. కేవలం 61 బంతుల్లోనే 8 ఫోర్లు. 6 సిక్సులతో 97 పరుగులు చేశాడు. దీంతో కేకేఆర్ జట్టు కేవలం 17.3 ఓవ ర్లలోనే రెండు వికీట్లు కోల్పోయి 153 పరుగలు చేసి విజయం సాదించింది.హసరంగకు ఒక వికెట్ లభించింది. డికాకక్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది.



## కట్టడి చేసిన కేకేఆర్..

అంతకు ముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కోల్కతా నైట్ రైడర్స్ బౌలర్లు రాజస్థాన రాయల్స్ జట్టును కట్టడి చేశారు. వాస్తవానికి రాజస్థాన్ ఓపెనర్లు జట్టుకు శుభారంభాన్నే అందించారు. యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్ కలిసి దూకుడుగా ఆడారు. అయితే దూకుడు మీద ఉన్న శాంసన్ (13)ను వైభవర్ అరోరా అవుట్ చేశాడు. ఇక ఆ తర్వాత కేకేఆర్ బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేశారు. ముఖ్యంగా స్పిన్నర్లు ఆర్ఆర్ జట్టు పరుగులు చేయకుండా అడ్డుకున్నారు. వరుణ్ చక్రవర్తి వరుస ఓవర్లలో రియాన్ పరాగ్ (25), హసరంగ (4)లను పెవీలియన్కు పంపాడు. ఆ మధ్యలో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (29) మొయిన్ అలీ బౌలింగ్లో ఔటయ్యాడు. దీంతో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు పరుగులు రావడం కష్టంగా మారింది. అయితే ధ్రువ్ జురెల్ మాత్రం క్రీజులో నిలబడి పరుగులను రాబట్టాడు. వరుసగా బౌండరీలు కొడుతూ పరుగుల వేగం పెంచాడు. అయితే నితీశ్ రాణా (8), శుభమ్ దూబే (9) కూడా విఫలవమవడం.. హిట్మెయర్ కూడా అనుకున్నంతగా రాణించక పోవడంతో పరుగుల భారం మొత్తం జురెల్ మీదే పడింది. అయితే జురెల్ అవ్వుటైన తర్వాత ఆఖర్లో జోఫ్రా ఆర్చర్ (16) కాస్త పర్వాలేదనిపించాడు. దీంతో రాజస్థాన్ రాయల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 151 పరుగులు సాధించింది. వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, మొయిన్ అలీ, వరుణ్ చక్రవర్తి తలా రెండు వికెట్లు తీయగా.. స్పెన్సర్స్ జాన్సన్ కు ఒక వికెట్ లభించింది.



# జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధపడ్డా

## స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్

2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కకపోవడంపై స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తొలిసారి స్పందించాడు. జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధ పడినట్లు పేర్కొన్నాడు. అది జీర్ణించుకోవడం చాలా కష్టం అయ్యిందని తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, మేనేజ్?మెంట్ జట్టుకు ఏది మంచిదో అదే ఆలోచిస్తారని అన్నాడు. మంగళవారం గుజరాత్?- పంజాబ్ మ్యాచ్?కు ముందు సిరాజ్ ఈ కామెంట్స్ చేశాడు. 'ఇంటర్నేషనల్ ప్లేయర్లు అన్ని ఐసీసీ టోర్నమెంట్?ల్లో ఆడాలని అనుకుంటారు. నేను కూడా అలానే అనుకుంటా. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేదని తెలిశాక చాలా బాధపడ్డా. అది జీర్ణించుకోలేకపోయాను. కానీ, రోహిత్ భాయ్ జట్టుకు ఏది ఉత్తమమో అదే చేస్తాడు. అతడికి చాలా అనుభవం ఉంది. దుబాయ్ పిచ్?లపై పేసర్ల ప్రభావం తక్కువగా ఉంటుందని అతడికి తెలుసు. అందుకే కెప్టెన్?గా స్పిన్నర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఏదైతే నేం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచాం. అది సంతోషం' అని సిరాజ్ అన్నాడు.ఛాంపియన్స్ ట్రోఫీ-ఐపీఎల్ మధ్యలో బ్రేక్ తనకు ప్రాక్టీస్ చేసుకునేందుకు ఉపయోగపడిందని అన్నాడు. 'కొంతకాలంగా నేను బ్రేక్ లేకుండా క్రికెట్ ఆడుతున్నా. అయితే మ్యాచ్ల్లో ఆడుతున్నప్పుడు మన తప్పులను తెలుసుకోలేము. అందుకే ఈ బ్రేక్‌ను వాడుకున్నా. ఫిట్‌నెస్, ప్రాక్టీస్‌పై దృష్టి పెట్టాను' అని పేర్కొన్నాడు. అయితే భారత్ తమ మ్యాచ్?లు ఆడే దుబాయ్‌పిచ్‌లు స్పిన్నర్లకు అనుకూలం అని మేనేజ్?మెంట్ భావించింది. అందుకే ఈ టోర్నీకి జట్టులో ఐదుగురు స్పిన్నర్లకు చోటు కల్పించింది. దీంతో సిరాజ్?ను పక్కనపెట్టాల్సి వచ్చిందని రోహత్ అప్పుడే క్లారిటీ ఇచ్చాడు. కాగా, 2023 వన్డే, 2024 టీ20 వరల్డ్‌కప్ టోర్నీల్లో మాత్రం సిరాజ్?కు చోటు దక్కింది.

# తొలి మ్యాచ్ లో నిరాశ పర్చిన మ్యాక్స్ వెల్




కోట్లాది రూపాయలు పెట్టి కొన్న ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మ్యాక్స్ వెల్ తొలి మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ తరపున నిరాశ జనక ప్రదర్శన చేశాడు. గోల్డెన్ డక్ తో అభిమానులను ఉస్సూరుమనిపించాడు. గత సీజన్ లో ఘోరంగా విఫలమై రెప్యుటేషన్ కొల్పోయిన మ్యాక్సీ.. ఈ సీజన్ లో శుభారంభం చేస్తాడనుకుంటే ఫ్లాప్ షో కొనసాగించాడు. సాయి రవికిశోర్ బౌలింగ్ లో తను ఆడిన తొలి బంతినే రివర్స్ స్వీప్ కు ప్రయత్నించి, వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. నిజానికి రివ్యూ చేస్తే తను బతికి పోయేవాడే, కానీ శ్రేయస్ సూచన్ తో నేరుగా పెవిలియన్ వైపు వెళ్లిపోయాడు. దీంతో ఐపీఎల్లో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టోర్నీలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ప్లేయర్ గా నిలిచాడు. 130 ఇన్నింగ్స్ ఆడిన మ్యాడ్ మ్యాక్స్.. తాజాది కలిపి 19వ సారి డకౌట్ అయ్యాడు. దీంతో ఈ లిస్టులో అందరికంటే ముందు నిలిచాడు. భారత స్టార్ రోహిత్ శర్మ (234 ఇన్నింగ్స్ లో 18), దినేశ్ కార్తీక్ (253 ఇన్నింగ్స్ లో 18), పీయూష్ చావ్లా (92 ఇన్నింగ్స్ లో 16), సునీల్ నరైన్ (111 ఇన్నింగ్స్ లో 16) తర్వాతి స్థానాల్లో నిలిచారు. గతంతో విధ్వంసకరంగా ఆడుతాడని పదుల కోట్లలో తనను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీలు.. 2024 సీజన్ ఫ్లాఫ్ షోతో అంతగా తనపై ఆసక్తి చూపించలేదు. దీంతో పంజాబ్ 4.2 కోట్లతో మ్యాక్సీని సొంతం చేసుకుంది. గతంలో కూడా పంజాబ్ తరపున మ్యాక్సీ ఆడాడు. మంగళవారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య గుజరాత్ జెయింట్స్ పై పంజాబ్ కింగ్స్ 11 పరుగులతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ చివరి దశలో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగిన బౌలర్ విజయ్ కుమార్ వైశాక్ మ్యాచ్ ను పూర్తిగా టర్న్ చేశాడు. ఆఫ్ సైడ్ వైడ్ యార్కర్ ను టార్గెట్ చేసుకుని పదే పదే బంతులు విసురుతూ, గుజరాత్ బ్యాటర్లను అసహనానికి గురి చేశాడు. దీంతో పరుగుల రాక మందగించడంతో పంజాబ్ మ్యాచ్ లోకి వచ్చింది. తను వేసిన ఫస్ట్ రెండు ఓవర్లలో కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి సత్తా చాటాడు. దీంతో ఓడిపోతుందనుకున్న పంజాబ్ మ్యాచ్ ను గెలిచింది. టోర్నీలో చాలాకాలం నుంచి ఆడుతున్నప్పటికీ, సెంచరీ చేయలేదు. 17వ ఓవర్లోనే 90లోకి ప్రవేశించిన శ్రేయస్.. నిస్వార్థపూరిత బ్యాటింగ్ తో జట్టు గెలుపునకు కృషి చేశాడు. అతను కనుక సెంచరీ కోసం చూసి, కొన్ని బంతులు వేస్ట్ చేసినట్లయితే, పంజాబ్ 243 పరుగులు చేసి ఉండకపోయేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తన తొలి ఐపీఎల్ సెంచరీని జట్టు కోసం త్యాగం చేసి శ్రేయస్ ను పొగుడుతున్నారు. ఏదేమైనా శ్రేయస్ నిజమైన కెప్టెన్స్ ఇన్నింగ్స్ ఆడాడని ప్రశంసిస్తున్నారు. ఈ విజయంతో ఈ సీజన్ లో వరుసగా నమోదైన మూడు ఆతిథ్య జట్ల విజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పర్యాటక జట్టుగా గుజరాత్ లో ఆడిన పంజాబ్.. అక్కడ విజయం సాధించింది.




# పాకిస్థాన్ మరోసారి చెత్త ప్రదర్శన..

## న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో గెలుపు

పాకిస్తాన్ క్రికెట్ జట్టు న్యూజిలాండ్ పర్యటనలో ఉంది. టీ20 సిరీస్ కోసం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ జట్టు చెత్త ప్రదర్శనలను కొనసాగిస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో.. ఐదు మ్యాచ్‌లలో ఒక్క మ్యాచ్‌లో మాత్రమే మెరుగైన ప్రదర్శన చేసింది. మిగతా మ్యాచ్‌లలో గల్లీ జట్ల కంటే ఘోరంగా ఆడిన పాకిస్థాన్ జట్టు మరోసారి తమ చెత్త ప్రదర్శనలను రిపీట్ చేసింది. ఈ సిరీస్ లోని ఐదో మ్యాచ్ నేడు వెల్లింగ్‌టన్ లోని స్కై స్టేడియం వేదికగా జరిగింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ దారుణమైన ఓటమిని ఎదుర్కొంది. ఈ మ్యాచ్‌లో కివీస్ జట్టు ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి గొప్ప విజయాన్ని సాధించారు. ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ పాకిస్థాన్ ను ఓడించి సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకుంది. న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఐదు కీలక మార్పులు చేసింది. దీని తర్వాత కూడా పాకిస్థాన్ ఈ మ్యాచ్ లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. పాకిస్థాన్ జట్టుకు మ్యాచ్ ప్రారంభం ముందే మంచి ఆరంభం లభించలేదు. ఎందుకంటే ఓపెనర్ హసన్ నవాజ్ 3 బంతుల్లో డకౌట్ గా వెనుదిరగగా.. మహ్మద్ హారిస్ 17 బంతుల్లో 11 పరుగులు చేసి ఔటయ్యాడు. దీని తర్వాత మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన ఉమెర్ యూసుఫ్ కూడా నిరాశపరిచాడు. అతను 7 పరుగులు చేశాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసిన కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా 39 బంతుల్లో పరుగులు చేసి ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కాకుండా షాదాబా ఖాన్ 20 బంతుల్లో 28 పరుగులు చేశాడు. 129 పరుగుల సులభమైన లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు అలవోకగా ఛేదించింది. న్యూజిలాండ్ ఆటగాళ్లు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ 38 బంతుల్లో 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 6 ఫోర్లు, 19 సిక్సర్లు ఉన్నాయి. అదే సమయంలో ఫిన్ అలెన్ 12 బంతుల్లో 27 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ కేవలం 10 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ మ్యాచ్ ను గెలుచుకుంది. ఈ 5 మ్యాచ్ ల సిరీస్ లో పాకిస్థాన్ రెండో టీ20లో మాత్రమే గెలిచింది. మిగిలిన 4 మ్యాచ్ లలో పాకిస్థాన్ కు నిరాశ ఎదురైంది. న్యూజిలాండ్ విజయంలో క్రెడిట్ జేమ్స్ నీషమ్ కు దక్కుతుంది. ఎందుకంటే జేమ్స్ నీషమ్ ఈ మ్యాచ్ లో తన అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టాడు. తాను వేసిన 4 ఓవర్లలో 22 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అతనితో పాటు జాకబ్ డఫీ 2 వికెట్లు పడగొట్టాడు. పాకిస్థాన్ తరఫున సూఫియా ముఖీమ్ రెండు వికెట్లను పడగొట్టాడు.



# ద్రవిడ్ లాగా గంభీర్ ఆ డబ్బును వెనక్కి ఇచ్చేస్తాడా?

## సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు

ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న భారత జట్టుకు బీసీసీఐ రూ.58 కోట్ల నగదు బహుమతిని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆటగాళు ,, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు చెరో రూ.3 కోట్లు లభిస్తాయి. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ప్రకారం.. అసిస్టెంట్ కోచ్‌లు, సహాయక సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.50 లక్షలు, బీసీసీఐ అధికారులకు రూ.25 లక్షలు అందుతాయి. అయితే టీ20 ప్రపంచకప్ 2024 గెలిచినప్పుడు అప్పటి ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తన ప్రైజ్ మనీని వెనక్కి ఇచ్చి సహచరులకు సమంగా పంచాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన సునీల్ గవాస్కర్.. మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ లాగా గౌతమ్ గంభీర్ తన సపోర్టు స్టాఫ్ కు పంచమని డబ్బులు తిరిగి వెనక్కి ఇచ్చేస్తాడా? అని ప్రశ్నించారు. 2024లో టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం ద్రవిడ్ తన మిగిలిన సహాయక సిబ్బందితో సమానమైన నగదు బహుమతిని తీసుకున్నాడు. అయితే గంభీర్ ఇంకా అలాంటి ప్రకటన చేయలేదు. "టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం టీమిండియాకు బీసీసీఐ నగదు బహుమతిని ప్రకటించింది. అప్పుడు భారత జట్టుకు ప్రధాన కోచ్ గా ఉన్న రాహుల్ ద్రవిడ్ కు ఇతర సిబ్బందితో పోలిస్తే భారీ రివార్డును ప్రకటించింది. కానీ ద్రవిడ్ ఆ మెత్తాన్ని వెనక్కి ఇచ్చేసి సహచరులకు సమానంగా పంచమన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా టీమిండియా నిలిచిన తర్వాత కూడా బీసీసీఐ రివార్డును ప్రకటించింది. నగదు బహుమతులను ప్రకటించి పక్షం రోజులు అయింది. ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ విషయంలో ద్రవిడ్ మంచి రోల్ మోడల్ కాదా?" అంటు సునీల్ గవాస్కర్ స్పోర్ట్ స్టార్ కోసం కాలంలో ఇలా రాసుకొచ్చారు. ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నందుకు క్రికెటర్లకు బహుమతులు ఇచ్చినందుకు గవాస్కర్ బీసీసీఐని ప్రశంసించారు. " భారత ఆటగాళల్లు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత టీమిండియాకు, సహాయక సిబ్బంది, సెలక్షన్ కమిటీకి బీసీసీఐ రూ. 58 కోట్ల రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించింది. గతేడాది జులైలో ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత జట్టు, సహాయక సిబ్బంది, సెలెక్టర్లకు రూ.125 కోట్లు ప్రకటించింది. ఆటగాళ్లు సాధించిన విజయాలను అభినందిస్తూ నజరానా ప్రకటించడం అభినందనీయం. ఉదారంగా బహుమతులు ఇవ్వడం అద్భుతం. విజేతల కోసం ఐసీసీ ప్రకటించిన ప్రైజ్ మనీని ఆటగాళ్లు ఉంచుకోవడానికి బీసీసీఐ అనుమతిస్తోంది. ఇలా చేయడం వల్ల ప్రతి ఒక్కరికీ భారీ మొత్తం లభిస్తోంది."అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నారు.


# ఓటీటీలో దుమ్మురేపుతున్న గేమ్‌ఛేంజర్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌ను అందుకుంది. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా కావడంతో మెగా అభిమానులు భారీ నమ్మకం పెట్టుకున్నారు. అయితే శంకర్ అదే పాత స్టోరీతో ప్రేక్షకుల ముందు రావడంతో భారీ నష్టాన్ని చవి చూసింది. రూ.450 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా రాగా దాదాపు రూ.150 కోట్ల నష్టం వచ్చినట్లు సమాచారం. అయితే ఈ సినిమా ప్రస్తుతం ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తెలుగుతో పాటు తమిళ, కన్నడ భాషల్లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ మూవీ హిందీ వెర్షన్‌ని జీ5 ఓటీటీ వేదిక మార్చి 07న విడుదల చేసింది. హిందీ వెర్షన్ ఓటీటీలోకి వచ్చిన తొలిరోజు నుంచే ఈ సినిమా టాప్ టెన్‌లో దూసుకుపోతుంది. ఈ చిత్రం హిందీలో ఇప్పటివరకూ 250 మిలియన్ మినిట్స్‌కు పైగా వ్యూస్ సాధించినట్లు జీ5 ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రామ్‌నందన్ (రామ్‌చరణ్) విశాఖ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకుంటాడు. ఇదే సమయంలో అభ్యుదయ పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి సత్యమూర్తి (శ్రీకాంత్) పదవీకాలం మరో ఏడాదిలో ముగుస్తుంది. సత్యమూర్తి కొడుకు బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె.సూర్య) ముఖ్యమంత్రి కుర్చీపై కన్నేస్తాడు. తండ్రిని అడ్డుతొలగించి పదవి కోసం ఓ పన్నాగం పన్నుతాడు. సరిగ్గా ఇదే సమయంలో రామ్‌నందన్‌కు సంబంధించిన ఓ రహస్యం బయటపడుతుంది. ఏమిటా రహస్యం..? రామ్‌నందన్‌కు సత్యమూర్తికి వున్న అనుబంధం ఏమిటి..? ఈ కథలో అప్పన్న (రామ్‌చరణ్) ఎవరు? ముఖ్యమంత్రి కుర్చీ కోసం మోపిదేవి చేసిన కుట్రలని రామ్‌నందన్ ఎలా తిప్పికొట్టాడు? ఇవన్నీ తెరపై చూడాలి.

# జపాన్‌లో దేవర
## సెలబ్రేషన్స్‌లో ఎన్టీఆర్ సందడి

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే సినిమాను జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఎన్టీఆర్ గత చిత్రాలకు జపాన్‌లో మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అక్కడ విడుదలైన బాద్‌షాతో పాటు ఆర్ఆర్ఆర్ చిత్రాలు మంచి కలెక్షన్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే దేవర సినిమాను జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా జపాన్‌కి వెళ్లిన ఎన్టీఆర్ దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో దేవర ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. అయితే జపాన్ ప్రజల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుండి సినిమా హాళ్లలో "దేవర"ని అనుభవించడానికి నేను వేచి ఉ ండలేను అంటూ రాసుకోచ్చాడు.





## ఒక్క ఏడాదిలో భాగ్యశ్రీ బోర్సే మూడు సినిమాలు

మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది. రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.



## ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాలిందే..!

యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కవే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి  సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామ-ర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కీ అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కీ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463